# అద్దం

## కస్తూరి కథలు

మనసు ప్రతిబింబాలు

కస్తూరి అలివేణి

# అద్దం

## (కస్తూరి కథలు)

రచయిత్రి

**కస్తూరి అలివేణి**

**Spatika Media**
Hyderabad.

# Addam (Kasturi Kathalu)

© All rights reserved

Published on: Nov. 2012

Author: Kasturi Aliveni

For Copies:
**Kasturi Aliveni**
Flat No. 302, ‘E’ Block,
High Rise Apartments,
Lower Tankbund Road,
Kawadiguda, Hyderabad - 80
Mobile: 98494 29383

Price: Rs.120/-

Published by:
**Spatika Media**
Chikkdapally, Hyderabad.

Printed at:
**MAA Digital Arts**
Chikkdapally, Hyderabad.
Mobile: 949 444 1553

---

పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంవారి ఆర్థిక సహాయంతో ముద్రితము.

# నా మాట

నాకు పుస్తకాలు చదివే అలవాటు తక్కువ. కానీ, రాయాలనే తపన ఉండేది. కళ్ళతో చూసింది, మనసుతో ఆలోచించి రాయటం అలవాటు. నేను 10వ తరగతి చదివేటప్పుడు నేను చిన్న నవలలాంటి కథ రాశాను. నా ఫ్రెండ్‌కి చూపిస్తే, "ఇలాంటిది ఎక్కడో చదివాను" అంది. దాంతో మనసు వికలంచెంది రాసింది ప్రక్కన పడేశాను. అది ఏమయిందో తెలియదు. ఇంటర్ తర్వాత, పెళ్ళి, పిల్లలు, బాధ్యతలు, కాలం గడిచిపోయింది.

ప్రతి చిన్న విషయాన్ని సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించే అలవాటు నాకు. అదే ఈనాడు నన్ను రచయిత్రిగా నిలబెట్టింది.

1998లో మేము వైజాగ్‌లో ఉన్నప్పుడు నా మొదటి రచన "ఈతరం కోడలు" కూరెళ్ళ సోమేశ్వరరావు గారి అంతర్జాతీయ కథానికల పోటీలో అవార్డు పొంది ప్రచురితమైంది. ఆ తర్వాత రచనలు సాగించినా ప్రచురితమైనా, అవి భద్రపరచుకోవాలని తెలియలేదు. అందుకే కనుమరుగయ్యాయి. ఒకప్పుడు "కస్తూరి" అనే కలం పేరుతో రచనలు సాగాయి.

సాహిత్యం ఎప్పుడూ సమాజ విలువలను కాపాడేదిగా ఉండాలి; అనేది నా అభిప్రాయం. నేటి సాహిత్యం వర్తమాన విషయాలకి ప్రాధాన్యం ఇస్తోంది.

ఒకప్పుడు, సమాజంతో సమాంతరంగా రచనలు సాగుతుండేవి. అందుకే అవి ఆణిముత్యాలుగా మిగిలిపోయాయి. నా ఈ పుస్తకంలో రచనలు అన్నీ సమాజంలో జరుగుతున్న విషయాల్ని "అద్దం"లో చూపించినట్లు రాయగలిగాను అని నా నమ్మకం.

ఒక రచయితకి బలం – ప్రోత్సహం, పాఠకుల ప్రశంసలు. ఈ సంపుటిలో ఉన్న "పెద్ద దిక్కు" కథ 'నవ్య' వారపత్రికలో ప్రచురితమైనప్పుడు, వయసుతో సంబంధం లేకుండా, అనేక మంది పాఠకుల నుండి, ప్రశంసలు వచ్చాయి. ఏ రచయితకైనా ఇంతకన్నా కావలసినది ఏముంది. అదే నాకు గొప్ప అవార్డుగా సంతోషిస్తున్నాను. ఈ కథ మానవ సంబంధాల విలువలకి ప్రాధాన్యం ఇస్తుంది. ఇదే కాదు నా కథలన్నీ ఇంచుమించు ఇదే భావాన్ని వ్యక్తీకరిస్తాయి. ఒక కథ వెంటనే మనిషిలో, సమాజంలో మార్పు తేలేకపోవచ్చు. కానీ రచయిత నిరంతర రచనా పోరాటంతో సమాజాన్ని మార్చగలడు.

కథలు కాలక్షేపం కోసమే కాదు, ఆలోచింపజేసేవిగా ఉండాలి. ఇది నా వ్యక్తిగత అభిప్రాయం మాత్రమే.

ఒక రచయిత్రిగా మీ ముందు నిలబడగలిగినందుకు గర్వపడుతూ... మీ అభినందనలతో ఆశీర్వదిస్తారని తలుస్తాను.

**– రచయిత్రి**

# కథానికా కదంబక పరిమళాలకు విశిష్ఠ మణిదర్పణం

అప్పుడే విరిసిన ఒక పువ్వును వాసన చూసినప్పుడు కలిగే అనుభూతి వేరు, ఒక తోటలో ఉన్న రకరకాల మొక్కల మధ్య నడుస్తూ వాటి పూలను వాసన చూస్తూ పొందే అనుభూతి వేరు.

శ్రీమతి కస్తూరి అలివేణిగారిపేరు కథానికా రచయిత్రిగా నాకు పరిచితమయినదే. ఇప్పుడు, ఆమె రచించిన "అద్దం" సంపుటంలోని కథానికలను చదువుతున్నప్పుడు పూలతోటలో విహరిస్తున్నప్పుడు ఆఘ్రాణించే రకరకాల పరిమళాలు అనుభూతికి వచ్చాయి.

ఈ సంపుటంలోని శీర్షిక కథానిక "అద్దం" దాతృత్త్వగుణమున్న ఒక సుబ్బారావు వృత్తాంతం. అతని దయాగుణం కథకుడకు నచ్చదు. అతను అపాత్ర దానాలు చేస్తున్నాడని, మోసపోతున్నాడనీ కథకుడి బాధ "మనం మంచి మనసుతో దానం చేస్తున్నాం. ఆపైన దేవుడున్నాడు. వాడే చూసుకుంటాడు" అంటాడు సుబ్బు. కర్మ సిద్ధాంతాన్ని నమ్మే సుబ్బు నిశ్చితాభిప్రాయం ప్రపంచంలో మంచి చెడులు రెండూ ఉంటాయి. ఎవరి స్వభావం, వారి చేతల్లో ప్రతిఫలిస్తుంది. ఈ కథానికలో సుబ్బు చేసే దానాలు వాటిని గురించి అతను చేసే వ్యాఖ్యలు అతని స్వభావ దర్పణంలోంచి ప్రతిఫలించినవే.

"జీవిత గమనం" కథానికలో భారతిది ఒక విశిష్ఠమైన మనస్తత్త్వం. అందరి ఆడపల్లల్లా కలగన్న జీవితం కొన్ని పరిస్థితులవల్ల అల్లకల్లోల మయింది. నిశ్చితార్థానికి ముందే కాబోయే భర్త అనే నమ్మకంతో అతనితో ఒకానొక సందర్భంలో బలహీనతకు లోనయింది. కానీ నిశ్చితార్థానికి వస్తున్న కారు ప్రమాదానికి గురికావడంతో దాన్ని అపశకునంగా భావించుకుని పెళ్ళి రద్దుచేసుకున్నారు మగపెళ్ళివారు. తర్వాత భారతి తను గర్భవతి అని తెలుసుకుంది. తల్లిదండ్రుల మాట పెడచెవిని పెట్టి బిడ్డను కని తన జీవిత గమనాన్ని తానే నిర్దేశించుకుంది. కొడుకుని పెంచి పెద్దచేసి చదువులకి విదేశాలకి పంపిస్తుంది. కొడుకు విశాల్ విదేశంలో పరిచయమైన వ్యక్తి తన తండ్రి అని తెలుసుకుంటాడు. తన తల్లిని తండ్రిని కలిపి, తన తల్లి జీవితంలో కోల్పోయిన ఆనందాన్ని ఇవ్వాలనుకుంటాడు. తండ్రిని ఇండియాకి తీసుకువచ్చి ఇంటికి తీసుకువస్తాడు. కానీ భారతి అతన్ని తిరస్కరించి తన వ్యక్తిత్వాన్ని నిరూపించుకుంటుంది.

"ఈ తరం కోడలు" చాలా మంచి కథ. ఇందులో కళ్యాణి అనే కొత్త కోడలు తన స్నేహితురాళ్ళైన సునీతకు, వాణికి గొప్ప హితబోధ చేసి మనసు మార్చింది. అందుకే ఆమె అత్తగారు సునీత స్నేహితులతో ఇలా అంటుంది. "నా కోడలిని చూసి నేను నిజంగా గర్వపడుతున్నాను. ఇలాంటి వాళ్ళు పదిమందికి ఒక్కరుంటే చాలు. అత్తాకోడళ్ళ సమస్యలుండవు." ఏ కోడలికైనా ఇంతకన్నా గొప్ప మెప్పు ఏంకావాలి?

“చివరిత్యాగం” తల్లి స్థానంలో ఉన్న స్త్రీ మనసు తెలియజేస్తుంది. తన పిల్లల కోసం చివరివరకు ప్రతిఫలం ఆశించకుండా ఏదో ఒకటి చేయాలనే ఆరాటం కనిపిస్తుంది ఈ కథలో. అదే రీతిలో తన కొడుకు, తనని పట్టించుకోకుండా వదలి వేసినా, కొడుకు, కోడలుకి ప్రమాదం జరిగితే ఆ తల్లి మనసు విలవిల్లాడిపోయింది. కొడుక్కి కిడ్నీలు మార్చాలని, కోడలుకి కళ్ళు పెట్టాలని తెలిసినప్పుడు ఏం చేయాలో నిర్ణయించుకుంది. వారి బ్రతుకు నిలబెట్టాలను కుంది. ఒక తల్లిగా కొడుకు కోసం ఆ తల్లి చేసిన చివరి త్యాగం ఎంత వరకు ఫలితమిస్తుంది అనేది ఆ అమాయక తల్లికి తెలియదు.

ఇక మరోకథ వినోదభరితమైన సుందరం, తాయారు కథ. పెళ్ళయిన మూడు నెలలకు శతదినోత్సవ వేడుక జరుపుకోవాలనుకుంటాడు సుందరం. అమాయకురాలైన తన భార్య తాయారు కోరిక తీర్చాలనుకుంటాడు. కానీ తన జీవితంలో సుఖసంతోషాలు పోగొట్టుకుంటాడని తెలుసుకోలేకపోతాడు. తన భార్య పత్రికా పఠనం తన సంసార జీవితానికి పెద్ద ఆటంకం అవుతుందని ఊహించలేకపోయాడు. మొదటి నుండి చివరి వరకు వినోదాత్మకంగా సాగే “సుందరం జీవితంలో రెండో అంకం” అనే కథ పఠనానుభవంతో ఇక ముందు తన భార్య రచయిత్రి నవుతానని ప్రకటించడంతో సుందరం జీవితం రెండో అంకంలోకి అడుగుపెట్టింది.

వినోదాత్మకమైన ఇతివృత్తంతో సరదాగా సాగిన కథానిక ఇది. సాహిత్యమనేది ఎప్పటికీ గంభీరమైన జీవిత సమస్యలతోనే ముడిపడి ఉండన్నక్కరలేదు. ఏవేవో సామాజిక రాజకీయ సిద్ధాంతాల ప్రచారంకోసం పనికట్టుకుని వ్రాసినట్లు కూడా ఉండకూడదు. జీవితంలో ఉన్నట్లే కొంత వినోదం, కొంత హాస్యం, వేళాకోళం వంటివాటితో రుచి కలిగించే ఇతివృత్తాలు కూడా సాహిత్యానికి అవసరం. కస్తూరి అలివేణిగారు ఈ అవసరాన్ని తీర్చగలరని ఋజువుచేసే కథానిక ఇది. ఇందుకు రచయిత్రిగారు పాఠకుల అభినందనలు అందుకోదగ్గవారు.

నేను, నా భర్త పిల్లలు తప్ప మరో మనిషి తన ఇంట్లో ఉండటానికి వల్లకాదనుకునే ఇల్లాళ్ళకు గుణపాఠం నేర్పే కథానిక పెద్దదిక్కు. ఎంతో జీవితానుభవంగల పెద్దవాళ్ళు. ఏ సమయంలో ఏ విధంగా సహాయపడతారో, ఎంత ఆప్యాయత చూపిస్తారో, చివరకు తెలుసుకుంటుంది ఈ కథానికలో సునీత.

ప్రక్కింటివాళ్ళు ఎదురింటివాళ్ళు సొంత ఇల్లు అమర్చుకోవడం చూసిన వాసంతి తమకూ ఒక సొంత ఇల్లు ఉండాలనే ఆరాటంతో భర్తను పోరుపెట్టింది. అప్పటి ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని భర్త తొందరపడలేదు. క్రమంగా పరిస్థితి అనుకూలించిన తరువాత ఆమె కోరిక తీర్చి ఆశ్చర్య పరిచాడు భర్త కథ పేరు ‘కొత్తఇల్లు’.

“మనిషిలో మనిషి” అనే కథానిక రామచంద్రయ్య, నారాయణరాజు అనే బాల్యస్నేహితుల స్నేహం విలువ తెలిపే కథ ఇది. రాజకీయంగా ఉన్నతస్థాయికి ఎదిగిన నారాయణరాజు, ఒక పెద్ద భవనం కట్టించుకుని, దాని ఎదురుగా ఉన్న పాత ఇంటిని

స్నేహితుడి పేరున రిజిష్టరు చేయించి స్నేహితుడు కూడా తన కళ్ళ ముందనే ఉండాలని కోరుకుంటాడు. అతని స్నేమితుడు రామచంద్రయ్యను తప్ప మరెవరనీ నమ్మలేదు నారాయణరాజు. ప్రమాదంలో మరణించిన నారాయణరాజు తన పేర వ్రాసిన ఉత్తరాన్ని చదివి, అతని కోరిక మేరకు స్నేహితుడు తనకిచ్చిన సొమ్ము మొత్తాన్ని అతని పేరున సంఘసేవా సంస్థలను స్థాపించి, అతనికి మనశ్శాంతి కల్గించి స్నేహధర్మాన్ని నిర్వర్తించాడు రామచంద్రయ్య.

అలాగే మిగిలిన కథానికల్లో కూడా మంచి వస్తువైవిధ్యం ఉంది. ఊరిని మనం కాపాడితే అది మనల్ని కాపాడుతుందనే వస్తువుతో సాగిన కథ “గ్రామో రక్షతి రక్షితః”. నిస్సహాయురాలు, దురదృష్టవంతురాలు అని చెప్పదగ్గ శారద వృత్తాంతం “ఏది నిజం?” అనే ఇంకొక కథ. దుర్మార్గుడైన కొడుకు నీచబుద్ధిని సహించలేక కన్న తండ్రే ఎందుకు చంపాడో తెలిపేది “చిలకజోస్యం”. బయటివాళ్ళ మెప్పుకోసం, పొగడ్తకోసం తన అందాన్ని పెంచుకోవడానికి బ్యూటీపార్లర్‌కి వెళ్ళిన ఒక ఇల్లాలి ముచ్చట ఎలా ముక్కలైందో తెలిపేది “అందమే ఆనందం”.

“సన్యాసి పెళ్ళి” అనే కథలో సన్యాసిరావు కనీసం టి.వి. యాంకర్‌నైనా పెళ్ళిచేసుకోవాలని ఉబలాటపతాడు. కానీ చివరిలో అతని ప్రయత్నం వికటించింది. అతని తల్లి సన్యాసిరావును మాయచేసి మేనకోడలినిచ్చి పెళ్ళిచేసింది.

అలివేణిగారి కథానికల్లో అనేక పరిమళాలు గుభాళించడం ఆహ్లాదకరమైన విషయం. ఎన్నుకున్న వస్తువును అందంగా తీర్చిదిద్దగల రచనా నైపుణ్యం ఆమెకు ఉంది. ఇక ముందు కూడా ఆమె రచనా వ్యాసంగం చక్కగా కొనసాగుతుందని ఆశిస్తూ, అభినందిస్తున్నాను.

**– పోరంకి దక్షిణామూర్తి**

# చదివించే కథలు

సాహిత్య ప్రక్రియిలో కథకి ఒక ప్రత్యేకమైన స్థానం ఉంది. కథ జీవితాలలోంచి పుట్టుకొస్తుంది. ప్రతి కథా రచయిత జీవితానుభవం నుండే కథలు అల్లుతాడు. ఏ ఇద్దరి జీవితానుభవాలు ఒకటే ఉండవు. విభిన్న పార్శ్వాలు కలది జీవితం. అందువల్ల సహజంగానే కథా వస్తువులలో చాలా వైవిధ్యం కనబడుతూ ఉంటుంది.

తన చుట్టూ ఉండే, తను ఎరుగని జీవితమే కథావస్తువు. కనుక, ఏది మంచి కథ అని అంచనా వేసినప్పుడు, కథావస్తువు తాలూకు ప్రాధాన్యం పరిమితమే. కథావస్తువు ఎంత గొప్పదైనా ఎంత విజ్ఞానదాయకమైనదైనా, ఎంతో గొప్పగా, జీవిత చిత్రీకరణ చేసేదైనా, చదివించేదిగా ఉండాలి. ఆసక్తి దాయకంగా సాగాలి అనేది, మంచి కథకి ఉండవలసిన ముఖ్యలక్షణమని నేను భావిస్తున్నాను. ఎందుకంటే చదవగలిగితే, కథ–కథలోని విషయాలు అర్థం అవుతాయి.

"కస్తూరి అలివేణి"గారి కథలు చదివించే కథలు. మామూలు మధ్యతరగతి జీవిత వాస్తవికతలకు అద్దం పట్టే కథలు. జీవితాన్ని జీవితంగా వ్రాస్తే అది మంచి కథ అవదు. ఇక్కడ రా.వి. శాస్త్రిగారి మాటలు గుర్తుకు వస్తాయి.

"సాధారణంగా కథలు జీవితం నుండే పుడతాయి. అయితే కథకి, నిజానికి తేడా ఏమిటనే ప్రశ్న రావచ్చు. మిగుల పండిన పళ్ళు చెట్టునుండి రాలిపోతాయి అన్నది నిజం. మర్రిపళ్ళు రాల్తాయి. తాటి పళ్ళు రాల్తాయి. తాటిపండు రాలి ఒక మూలిగే నక్కమీద పడింది అంటే అది ఒక కథ అవుతుంది."

కథకి, నిజానికి, తేడా ఏమిటి అనేది కస్తూరి అలివేణిగార్కి బాగా తెలుసు. ఆ విషయం ఈ సంపుటిలోని కథలు మనకు తెలియజేస్తున్నాయి. ఒక మెతుకు చూసి అన్నం ఉడికిందేమో అని చెప్పవచ్చు అనే సామెత. కథల మూల్యాంగనంలో పని చెయ్యదు. ఏ కథకి ఆ కథే... బాగుంది... నాకు బాగా నచ్చిన రెండు మూడు కథలను ప్రస్తావించి విశ్లేషిస్తాను.

ఈ మధ్య కాలంలో అందంగా కనబడాలనే తపన, ఆడవారికే కాక, మగవారికి కూడా పెరిగింది. బ్యూటీ పార్లర్లకి వెళ్ళి హెయిర్ స్టైల్ మార్చుకుని, ఫేషియల్ చేయించుకుని, తెచ్చుకునే అందం కన్నా ఏ వయస్సుకి, ఆ వయస్సుకి తగిన సహజ సౌందర్యంతో ఉండడమే మేలు అని తెలుసుకున్న ఒక ఇల్లాలి కథ "అందమే ఆనందం".

సంపుటిలోని అతి మంచి కథ "పెద్ద దిక్కు". భర్త స్నేహితుని బామ్మగారు తప్పనిసరి పరిస్థితులలో ఇంటిలో ఉండడం వల్ల ఆవిడ మంచితనం వల్ల తను, తన కుటుంబం తప్ప పరాయి వాళ్ళు ఎవరైనా ఇంటిలో ఉంటే భరించలేని సుమిత్రలో వచ్చిన మార్పును చిత్రీకరిస్తుంది కథ. యువతరమూ, పెద్దవారు కలసి బ్రతకటం ఉభయతారకంగా ఉంటుంది అని ప్రతిపాదిస్తుంది. నేటి సమాజానికి, సంబంధించిన అవసరమైన కథ.

"చివరి త్యాగం" అనే కథ కూడా మంచి కథే తన పిల్లల శ్రేయస్సు కోరే తల్లి హృదయావిష్కరణ ఈ కథ. శతాబ్దాలు గడిచినా, తరాలు మారినా తల్లి మనసు మారదు. పిల్లల ప్రవర్తన అప్పటి కన్నా మిన్నగా మారదు. ఇతివృత్తం క్రొత్తది కాకపోయినా హృదయానికి హత్తుకుపోయే రీతిలో ఉంది ఈ కథ.

"అద్దం" కథ కూడా ఒక జీవిత సత్యాన్ని ఆవిష్కరించే కథ.

కస్తూరి అలివేణిగారి కథల్లోని సన్నివేశాలు, సంఘటనలు నిత్య జీవితంలోవే, కథా పాత్రలు. మన చుట్టూ తిరిగే వాళ్ళే. మాటలు మన మాటలే.

రచనలో అనుభూతి, ఐక్యత ఉంది. ఈ రచయిత్రి మంచి కథలు వ్రాయగలదు. అలివేణిగారు ఇతివృత్తి విస్తృతిని పెంచుకొని మరెన్నో మంచి కథలు వ్రాసి తెలుగు సాహిత్య కథావీధిలో, ఒక దీపంగా వెలుగుతారని ఆశిస్తున్నాను.

ఇట్లు

**ఎల్.ఆర్. స్వామి**

ప్రెసిడెంట్, సహృదయ సాహితి, విశాఖపట్నం.

# కస్తూరి పరిమళం

రోజూ మన యింటి చుట్టుప్రక్కనో, బంధువుల ఇంట్లోనో ఎన్నో దృశ్యాల్నీ, సంఘటనల్నీ చూస్తుంటాం. పేపర్లలో మరెన్నో వార్తాకథనాల్ని చదువుతుంటాం, మిత్రులద్వారానో, ఛానల్స్‌ద్వారానో ఎన్నో ఆసక్తికరమైన విషయాలు వింటుంటాం. అలా చూసినవో, చదివినవో, విన్నవో ఒక్కసారి మనల్ని వెంటాడుతాయి. మరోసారి ఉక్కిరిబిక్కిరిచేసి మథన పడేలా చేస్తాయి. అటువంటప్పుడు సృజనాత్మకత ఉన్న ఏవ్యక్తయినా ఆ అంశాల్ని కథగానో, కవితగానో ఏదో ఒక తనదైన సృజనాత్మకపద్ధతిలో అక్షరీకరించకుండా ఉండలేరు.

ఆ క్రమంలో ఒకప్పుడు ఆవిషయం గొప్పదేం కాకపోయినా వారి వారి ప్రతిభని బట్టి సహజరూపం బయటపడకుండానే అద్భుతంగా వ్యక్తీకరింపబడుతుంది. విషయం ప్రాధాన్యత ఉన్నదే అయినా అక్షరరూపంలోకి వచ్చేసరికి తేలిపోవటం కూడా జరుగుతుంది.

కథానికకు స్వీకరించిన వస్తువు ఎంతముఖ్యమో, కథానికని అల్లిన నిర్మాణశైలీ అంతే ముఖ్యం. అదే కాకుండా పాఠకులకు విసుగు కలిగించని విధంగా చదివించే గుణమూ ఉండాలి. వీటన్నిటినీ ఒక సూత్రంతో బంధిస్తూ చివర్లో ఆకట్టుకొనే ముగింపూ ఉంటే కథానిక మరింతగా పాఠకుల మనసుకి దగ్గరౌతుంది.

కస్తూరిగారి కథల్లో అటువంటి కొసమెరుపు ఉన్న కథానిక 'ఏది నిజం?'. చదువుతున్నంతసేపూ అటువంటి కథలు చాలానే చదివాము అనుకుంటూ చదివిన పాఠకుడిని చివరికి వచ్చేసరికి ఒక్క నిమిషంపాటు అలా నిలబెడుతుంది ముగింపు.

ఈ సంపుటిలోని 'జీవిత గమనం' చెప్పుకోదగిన కథానిక. జీవితంలోని ఎన్నో ఆటుపోట్లని ఎదుర్కొంటూనే, కొడుకుని ఉన్నత చదువులు చదివిస్తూ తనదైన అస్తిత్వాన్నీ, ఆత్మాభిమానాన్నీ, గంభీర వ్యక్తిత్వంతో చివరివరకూ నిలబెట్టుకొని మహిళకథ యిది.

ఈ సంపుటిలోని కథలన్నీ రచయిత్రి ఆవేశంతోనో, ఉద్రేకంతోనో, నినాదాల స్థాయిలోనో రాయలేదు. సాధారణ మధ్యతరగతి కుటుంబ జీవితాన్ని ఊహల్లో విహరించకుండా నేలమీద నడిపిస్తూనే మన కళ్ళముందు ఉంచింది. కుటుంబ జీవితంలోని భార్యాభర్తల మధ్య, అత్తాకోడళ్ళమధ్య, తల్లిదండ్రులూ పిల్లల మధ్యా స్నేహితుల మధ్యా ఉండాల్సిన మానవ సంబంధాల పట్ల కస్తూరి గారికి గల అభిమానం, గౌరవం ఈకథల్లో వ్యక్తమౌతోంది.

అందుకే పాతతరం–కొత్తతరం మధ్యా ఉంటున్న అంతరాన్ని కొత్తతరం వాళ్ళే మార్చగలరనీ, ఎందుకంటే ఎటువంటి పరిస్థితుల్నైనా చక్కదిద్దుకోగల తెలివితేటలు, నేర్పరితనం ఈతరం కోడళ్ళకి ఉందని తన అభిప్రాయాన్ని బలపరుస్తూ అత్తాకోడళ్ళ మధ్య ఉండాల్సిన సమన్వయం 'ఈతరం కోడలు' ద్వారా తెలియజేశారు.

అంతేకాక పరిమిత కుటుంబాలున్న ఈ రోజుల్లో పిల్లల్ని స్టేటస్‌కోసం రెసిడెన్షియల్ స్కూల్స్‌లో చదివించడం వల్ల సహజమైన అనుబంధాలు కొరవడి పిల్లల దృష్టిలో తల్లిదండ్రులు కేవలం గార్డియన్స్‌లాగానో, అన్ని సదుపాయాలు కలుగజేసే ఫైనాన్సర్‌లాగానో మిలిగిపోతారు. అందుకే వృధాప్యంలో తల్లిదండ్రులు నిరాదరణకు గురౌతున్నారు అనే రచయిత్రి భావనలో సత్యం ఉంది.

ప్రత్యేకంగా చెప్పుకోతగిన కథానిక 'పెద్ద దిక్కు' శివకుమార్ యింట్లో అతని స్నేహితుడు వాళ్ళ బామ్మని తాత్కాలికంగా విడచి విదేశాలకు వెళ్తాడు. శివకుమార్ భార్య ఆ బామ్మగారికి చాకిరీ చేయలేక విసుక్కుంటుంది. తీరా అనుకోకుండా జబ్బు పడిన పరిస్తితుల్లో అతిథిగా ఉన్న బామ్మగారు ఆమెకి పరిచర్యలు చేసేసరికి పరివర్తన కలిగి, బామ్మగారిపట్ల తన ప్రవర్తనకు, తన స్వార్థచింతనకు సిగ్గుపడి ఆ తర్వాత ఆత్మీయంగా ఆదరిస్తుంది. ఇందులో కథనం కూడా చక్కగా ఒదిగింది.

మానవ సంబంధాల నేపథ్యంలో సాగిన 'చిలకజోస్యం' కథ, కథనం. పఠనీయత అంతా బాగానే ఉంది. కానీ ఇంటిముందు నిస్సహాయుడిగా పడివున్న ముదుసలిని పక్షంరోజుల పాటు ఆదరించినంత మాత్రాన ఆ ముదుసలి తన యావదాస్థినీ ఆ యింటి ఆయనకి రాయటం నిజజీవితంలో సంభవంగా తోచలేదు. అటువంటి సంశయం పాఠకుడికి కలగకుండా ఉండాలంటే ముగింపు పట్ల మరింత శ్రద్ధ చూపించవలసిన అవసరం ఉంది.

ఈనాడు సమాజంలో పిల్లల నిరాదరణకుగురై వృధాప్యంలో ఒంటరిగా మిగిలిపోతున్న తల్లుల గాథల్ని, ఆస్తులు, అంతస్తులు, అధికారాలూ ఎంతగా సంపాదించుకున్నా నిజమైన స్నేహితుల మధ్య బంధానికి అవేమీ అవరోధం కాబోవని; వయసుకి తగిన కట్టుబొట్టుతో వ్యవహరించటంలోనే అందం, ఆనందం ఉంటుందని, పెళ్ళి తర్వాత ప్రేమే మంచిదని కస్తూరిగారు కథానికలలో తమ అభిప్రాయాలను పాత్రల ద్వారా వ్యక్తీకరించారు. అద్దెయిళ్ళ అగచాట్లు, పెళ్ళికోసం పాట్లు హాస్యాధోరనిలో తమ కథానికల్లో మన ముందుంచారు.

ఈ కథానికలు అన్నింటిలోనూ కస్తూరిగారు సంభాషణల్లో ఆంగ్లభాషాపదాలు విరివిగా వాడటం జరిగింది. అత్యవసరమైన చోట్ల తప్పనిసరి అయినప్పుడు వాడటంలో తప్పులేదు. కానీ సరైన తెలుగుపదం రాయటంలో కథాగమనంలో మార్పులేనప్పుడు ఆంగ్లపదం ఉపయోగించకుండా వుంటే మంచిది. పఠానికా నిర్మాణంలో అక్కడక్కడ తొంగిచూసిన కొద్దిపాటి లోపాలూ మరి కొంత శ్రద్ధవహిస్తే బావుండేది.

ఏది ఏమైనా రచయిత్రి కస్తూరి కథానికలన్నీ ఏమాత్రం ఉద్వేగం లేకుండా హాయిగా, సంప్రదాయబద్ధంగా నల్లేరు మీద నడకలా సాయిపోయాయి. ముందు ముందు ఆలోచింప జేసే మరిన్ని కథానికల్ని పాఠకులకు అందించే ప్రయత్నాన్ని శ్రీమతి కస్తూరి నుండి మనం ఆశించవచ్చు.

– *శీలా సుభద్రాదేవి*

# కృతజ్ఞతలు

నా ఈ కథల సంపుటికి ముందుమాట రాయమని కోరినవెంటనే సహృదయంతో అంగీకరించిన పోరంకి దక్షిణామూర్తిగార్కి, తమ అభినందనలు తెలియజేసిన ఎల్.ఆర్. స్వామిగార్కి, తమ అభిప్రాయాల్ని నిర్మొహమాటంగా తెలియజేసి సహకరించిన శ్రీమతి శీలా సుభద్రాదేవి గార్కి, గురువుగా సాహిత్యరంగంలో నన్ను ప్రోత్సహించిన కొసనా గార్కి, నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

**– కస్తూరి అలివేణి**

# విషయసూచిక


1. కొత్త ఇల్లు ........................................................ 1

2. సుందరం జీవితంలో రెండో అంకం ..................... 11

3. అద్దం........................................................ 26

4. జీవిత గమనం .......................................... 30

5. పెద్ద దిక్కు ................................................ 47

6. గ్రామో రక్షతి రక్షితః ........................................ 55

7. సన్యాసి పెళ్ళి .............................................. 65

8. ఈతరం కోడలు.............................................. 75

9. మనిషిలో మనిషి ........................................... 87

10. ఏది నిజం ................................................. 99

11. చిలక జోస్యం............................................ 106

12. అందమే ఆనందం ...................................... 116

13. చివరి త్యాగం............................................ 121

14. ఒక రాజీ పోరాటం ...................................... 134

# కొత్త ఇల్లు

"ఎక్కడ దొరుకుతాయో ఈయనకి ఇటువంటి ఇళ్ళు సోఫాలో బట్టలు మడతపెడుతూ విసుక్కుంది వాసంతి.

"ఛ ఛ ఈ మూడు గదుల పోర్షన్‌లో అందంగా ఏం సర్దుకుందామన్నా లేదు. వెధవ కొంప" గట్టిగానే అంది.

టివి చూస్తున్న మూర్తి ఒకసారి తలతిప్పి భార్యకేసి చూసి తిరిగి టివి చూడటంలో మునిగిపోయాడు.

భర్త నిర్లక్ష్య ధోరణి ఇంకాస్త చికాకు పెట్టింది వాసంతిని. చేతిలో షర్ట్‌ని సోఫాలోకి విసిరికొట్టి వచ్చి భర్తకు ఎదురుగా టీపాయ్ మీద కూర్చుంది.

"పిల్లలు కనపడటం లేదే, నేను లేచేసరికి లేరు" అన్నాడు. భార్య కోపం ఎందుకో అతనికి తెలుసు. అయినా తెలీనట్టు అడిగాడు.

"ట్యూషన్‌కి వెళ్ళారు"

"ఇవాళ ఆదివారం కదా!" అన్నాడు.

"పరీక్షలు దగ్గర పడుతున్నాయి కదా! మాస్టారు రివిజన్‌కి రమ్మన్నారట." తర్వాత వచ్చే డైలాగ్ ఏమిటో అతనికి తెలుసు. అందుకే ఏం మాట్లాడలేదు మూర్తి.

"ఏమండీ? నే చెప్పిన విషయం ఏం చేశారు"

"ఏ విషయం?" తెలీనట్టు అడిగాడు.

"ఇంటి విషయం".

"ఏ ఇంటి విషయం".

"నిజంగా మీరు మరచిపోయి అడుగుతున్నారో లేక నన్ను ఆటపట్టించడానికి అడుగుతున్నారో తెలియడం లేదు" అంటూ భర్తచేతిలోంచి రిమోట్ లాక్కుని టివి ఆఫ్ చేసింది.

"ఏదైనా నీకు అలవాటేగా ఇంకోసారి చెప్పు" అన్నాడు కుర్చీలో వెనక్కి వాలుతూ భార్యని చూస్తూ.

"అదేనండీ మనం కొత్త ఇల్లు కొనుక్కోవడం"

"నేను చెబుతూనే వున్నానుగా ఇప్పుడిప్పుడే కుదరదని"

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1544**

* * *